శుభమస్తు.

గోలి చినకొండయాఖ్యశతకము.

ఇత్యాది

కాకినాడపట్టణవాస్తవ్యుఁడగు

షేక్ మహమ్మద్ కవిగారిచే

రచియింపఁబడి

పిఠాపురవాస్తవ్యులగు

శ్రీమాన్ నల్లానిచక్రవర్తుల వేంకటరంగాచార్యులుగారిచే

పరిష్కరింపఁబడియె.

కాకినాడ:

శ్రీ సావిత్రీ ముద్రాక్షరశాలయందు ముద్రింపబడినది

1926.

శ్రీరామాయనమః

దైవప్రార్థన.

శా॥ శ్రీలక్ష్మీవిలసత్పయోధరతటీ ♦ శ్రీగంధరాగోజ్జ్వల
ద్ధూళీచిహ్నితవత్సదేశుఁడచలా ♦ తోయేజపత్త్రేక్షణా
లీలాపాంగవిలోకనప్రియుఁడు శౌ ♦ రి బ్రహ్మముఖ్యార్చితుం
డాలక్ష్మీపతిచిన్నకొండయకుఁదా ♦ నానందముల్ గూర్చెడిన్॥

ఉ॥ అమ్మా శారదదేవి నిన్మదిని నే ♦ నత్యంతముఁ గొల్చెదన్
సుమ్మా నమ్మినవారిఁ గాచుటది నీ ♦ సొమ్మంచు నీసత్సరో
జమ్ముల్ నమ్మితి నమ్ము సేయకదయా ♦ సారమ్ముపై జిమ్ముమా
రమ్మా నారసనాగ్రసీమ నిలుమా ♦ రాజీవపత్త్రేక్షణా॥ ౨॥

ఉ॥ భూతలమందు నేసుకవిపుట్టినఁ ♦ బుట్టకవిత్వమట్టి ప్రా
చేతసమౌనిపాదసర ♦ సీజములన్ భజియించి వేడి ప్ర
ఖ్యాతయశస్కు సర్వనిగ ♦ మాంతరహస్యపురాణజాలని
ర్ణేతఁ బరాశరాత్మజుమ ♦ నిప్రవరుం గడుభక్తిఁ గొల్చెదన్ ॥౩॥

సీ॥ బహుళపదార్థసం ♦ భవభూతిభవభూతి
పండితమాన్యకవిజన ♦ దండిదండి
భవ్యసత్కావ్యనిష్ఠ ♦ భారవిభారవి
మహితయశోమాఖ్య ♦ మాఘుమాఘు

శ్రితవంశీతాపన ♦ శ్రీనాథుఁ శ్రీనాథు
చారుపదార్థాళి ♦ చోరుఁ జోరు
ఊరుకుకవివ్యాళి ♦ వరమయూరు మయూరు
కవితాపరవ్యాసు ♦ కాళిదాసు

తే॥ గీ॥ నన్నయాను నెఱ్ఱనార్యుఁ ది ♦ కృష్ణకవిని
ఆంధ్రగీర్వాణకవితామ ♦ హాత్మ్యఘనుల
మున్నుగలిగినకవులనే ♦ సన్నుతింతు
మంజువాగ్గుంభనంబిచ్చి ♦ మనుపఁగోరుకు ॥ ౪ ॥

గీ॥ పరపదార్థాపహృతిగల్గి ♦ ప్రబలుచుంట
భవ్యవిశ్రాంతి నెపుడుదా ♦ బహయుకుంట
చటులపదగతిగలిగుంట ♦ కుటిలుఁబోలు
కుకవి నెన్నఁగ నేలయిం ♦ కొకరు లేరె ॥ ౫ ॥

ఉ॥ శ్రీకరసత్తుకుష్కకుల ♦ సింధుసుధాంశుఁ డశేషశ్మహామ్మదా
శాస్త్రకలితుండ విష్ణుపద ♦ కంజమరందమిళిందవృత్తుఁ డా
ప్రకటసత్కవిత్వమృదు ♦ పాకవిశేషవిలాసధుర్యుఁ డా
ఘూకరఁ డా విరాజిలితి ♦ సిద్ధరఁ గొందగు కాకినాడలోఁ డా ॥ ౬ ॥

సీ॥ చదివితిగురువుల ♦ సత్కటాక్షంబుచే
నాంధ్రగీర్వాణాదు ♦ లందుఁ గొంత
కవితఁ జెప్పఁగనేర్చి ♦ కావ్యంబురచియింపఁ
గల్గితి వ్యాసవార్త్య ♦ గరిమఁ గోడ

నూతనకవింగలచో • యున్న లాభంబేమి
వ్యాపకంబొనరింప • వలెనటంచు
నూహించి కృతిఁబొంద • నుత్సాహయుక్తుఁడౌ
వానిఁబూనికమెయి • గానలేక

తే॥ గీ॥ పత్తనంబులు గ్రామముల్ • పల్లెలెల్ల
వెదకివేసారి తుదకు శ్రీ • పతికటాక్ష
వశముచే ధాత్రిని యొక్క • వాసరమున
శతశుభోదయమైన పె • ద్దాపురంబు ॥ ౭ ॥

ఉ॥ ఆపురమందుఁ గంటి సక • లాశ్రితకల్పమహీజకల్పునిన్
నూపజితప్రసూనశరు • లోకజనస్తుతకీర్తిజాలశో
భాపరిపూర్ణధర్మరతుఁ • భాసితవర్తను గోలివంశసం
దీపుని మంగమాఖ్యసుద • తీవరు కొండయనామధేయునిన్ ॥

క॥ కని నాదగువృత్తాంతము
వినిపింపఁగ నతఁడు వినుచు • వేడుకఁబడుచున్
కనికరము మొలకలెత్తఁగ
ననుకంపాహృదయుఁడగుట • నపుడిట్లనియెన్ ॥ ౯ ॥

ఉ॥ పండితవర్య మీరలు ప్ర • బంధముఁ జెప్పఁగఁ జాలువారలై
యుండియు నొక్కసత్కృతిని • నుర్విని శాశ్వతమై చెలంగ నీ
కుండుటధర్మమే కవికి • లోత్తమ వేరచియింపుఁడింక నే
కొండిక నాఁటనుండియును • కోరినకోర్కె ఫలించునట్లుగన్ ॥

క॥ సంతానసప్తకములో
సంతతపార్థదముక్కృతియె ♦ శాశ్వతమఖిలం
చింతయుదలబోసియె మిము
సంతసంబడిగోరినాఁడ ♦ సత్కృతిపెంపుడీ ॥ ౧౧ ॥

చ॥ అనియిటులన్ ప్రసన్నుఁడయి ♦ హార్దమునన్ననుఁజూచి సత్కృపన్
ననుపమమైనసంతసము ♦ నందుచుఁగొంపయనామధేయుఁడై
గనుగొని గీతపద్యశత ♦ కంబును వేరచియించిచెప్పనా
మనమునబుట్టెదానిఁగిదు ♦ మాన్యతతో ప్రగ్రహింపు మహాయశా ॥

గీ॥ కడుముదంబొంది కర్పూర ♦ విడెమొసంగి
నట్టివిడియంబు కరమున ♦ పట్టి పిదప
నతనికంకితముగ గీత ♦ శతకమేను
వ్రాసినాఁడను పండిత ♦ వరులుగనుఁడు ॥ ౧౩ ॥

శుభమస్తు

కృతిపతివంశానుక్రమణిక.

క॥ శ్రీసంజీల్లైడుసజ్జన
వారంబై సర్వశాస్త్ర ♦ పారగసుబుధా
గారంబై సద్విభవా
దారంబై పెద్దపురము ♦ ధరపై వెలయున్ ॥

సీ॥ వేంకటేశ్వరకృపా ♦ వీక్షణాంచిత సమృ
ద్ధంబు సంపదలఁ బె ♦ ద్దాపురంబు
వేదవేదాంగాది ♦ విద్యానవద్య స
ద్ధాత్రీసురంబు పె ♦ ద్దాపురంబు
ధైర్యగాంభీర్యప్ర ♦ ధానసద్గుణధామ
భూపశోభితము పె ♦ ద్దాపురంబు
వరలక్ష్మీపుత్త్రులై ♦ పరగు వైశ్యులకెల్ల
కాపురంబల్ల పె ♦ ద్దాపురంబు

తే॥ గీ॥ దేవగురుజనభూసుర ♦ సేవగలిగి
తనరుశూద్రులుగలది పె ♦ ద్దాపురంబు
విబుధకాంతలఁ దెగడెడి ♦ వేశ్యజాతి
రూపవతులొప్పనొప్పఁ బె ♦ ద్దాపురంబు ॥

శా॥ ఈరీతిన్దనరారు పెద్దపురిలో ♦ నింపారుసద్వైభవో
దారుల్ శ్రీజవునర్లగోత్రజనితుల్ ♦ ధర్మక్రియాతత్పరుల్
ధీరుల్కమ్మదొరల్గలారురుదయా ♦ దివ్యన్మనస్కుల్సదా
చారుల్గొలిగృహాభిధానులు యశ ♦ స్సారాంచితుల్ధీమతుల్॥

ఉ॥ అట్టికులంబునందుఁ బెద ♦ యప్పనయున్జినయప్పనాఖ్యుఁడున్
బుట్టి సమస్తసంపదలఁ ♦ బూర్ణమనోరథసిద్ధిఁగాంచిరి
ట్లట్లనరానికీర్తిమహి ♦ మాతిశయంబులఁ దేజరిల్లుచున్
దిట్టతనంబుచేనెగడు ♦ ధీరులువర్ధిలిరుత్తమోత్తముల్॥

క॥ వారలలోఁ బెదయప్పన
సారగుణుండమలకీర్తి ♦ సాంద్రుఁడు విభవో
దారుఁడు ధీరుఁడు రుచిరా
కారుండై వెలయు దాన ♦ కర్ణుండగుచున్॥

తే॥ గీ॥ భర్తయే దైవమనియెంచు ♦ పరమసాధ్వి
యుభయవంశంబులకుఁగీర్తి ♦ నొసఁగుయువతి
పుడమిఁ బెదయప్పనాఖ్యుని ♦ పడతియగుచుఁ
బరగుఁ బుల్లమపేరిటి ♦ భవ్యచరిత॥

క॥ శ్రీకాంతుని సత్కృపచే
నాకాంతారత్నమందు ♦ నతనికిఁ బుత్త్రుల్
లోకోత్తరచరితులు సుగు
ణాకరులుద్భవముఁబొందిర ♦ మలయశస్కుల్॥

సీ॥ బారుచతుస్సంఖ్యఁ ♦ బరగుదుఁరీరీతిఁ
బెదకొండయాఖ్యుండు ♦ విబుధహితుఁడు
అతనిపెదతమ్ముఁ ♦ డప్పలరాజాతఁ
డొప్పులకుప్పనాఁ ♦ జెప్పనొప్పుఁ
దనరుఁ దృతీయుఁడై ♦ దాక్షిణ్యగుణశాలి
చినకొండయాఖ్యుండు ♦ ఘనయశుండు
అన్నదమ్ములలోనఁ ♦ బిన్నసద్గుణగణ
ధాముడాతండు శ్రీ ♦ రామమూర్తి

తే॥ గీ॥ యందఱైశ్వర్యసంపన్ను ♦ లధికదాన
ధర్మతత్పరులై యొప్పు ♦ ధన్యులందుఁ
జిన్నకొండయపొందెనీ ♦ చిన్నిపుస్త
కంబుఁ గృతిగాఁగఁబూర్వపు ♦ ణ్యంబుకతన ॥

సీ॥ ఆమ్రితాళామల ♦ కామ్లాదిఫలభూజ
జాతసంపన్నమై ♦ శాల్యమైన
భూమిపెద్దాపుర ♦ స్వామియౌవేంకట
రమణమూర్తికి నీయ ♦ రహిదలంచి
తలఁచినప్పుడె సన్ని ♦ ధానంబునకునేగి
సాష్టాంగమెఱఁగిత ♦ త్సన్నిధాన
వర్తన నలరారు ♦ వైఖానసాచార్య
వరులసేవలొనర్చి ♦ వారికిచ్చె

తే॥ గీ॥ దానపత్రంబు నాచంద్ర ♦ తారకముగ
బాలభోగంబుజరపుఁడో ♦ భవ్యులార!
స్వామివారికిననుచుఁ దా ♦ సంతసమున
గోలి చినకొండయాఖ్యుండు ♦ గుణధనుండు ॥

ఉ॥ ఇందునిభాస్యచారుమతి ♦ యింపులుగుల్కెడుముద్దులాఁడియిం
దిందిరవేణియైన సుద ♦ తీమణిభాగెమఁబెండ్లియాడియా
చందనగంధియందుఁగనె ♦ సత్తమపుల్లమలన్గుమార్తెలన్
నందనునొక్కనిన్గుణగ ♦ ణస్తుతుసత్యమునామధేయునిన్ ॥

తే॥ గీ॥ అత్తమామలయెడ విన ♦ యంబుఁజూపి
పతియె దైవంబుగానెంచి ♦ భక్తినలిపి
బంధుజనులందుసత్కీర్తిఁ ♦ బరగిస్వర్గ
పురముఁజేరెనుభాగెమ ♦ పుణ్యచరిత ॥

క॥ అతరువాతను భార్యగ
నాతఁడు శ్రీమంగమాంబ ♦ నతిసౌభాగ్యో
పేతను బరిణయమై తత
చేతోమోదంబుఁబొంది ♦ చెలఁగుచునుండెన్ ॥

ఉ॥ తుమ్మెదచాలువాలుజెడ ♦ తొయ్యలిచూపులుమీలనేలుపం
తమ్ములనాఁడుకేలు తగఁ ♦ దమ్ములతోసరిపోలలేవు క
న్బొమ్మలతోడవిండ్లునును ♦ పుత్తడిబొమ్మమెఱుంగుమేనుమం
గమ్మకుసాటిబోఁటి నెచ ♦ టైననుగంటిమవింటిమాధరన్ ॥

క॥ లక్ష్మీవతియగుమంగమ
లక్ష్మీనిర్మలకటాక్ష ♦ లక్షితకనియొన్
లక్ష్మీకాంతమ్మనుశుభ
లక్ష్మాంచితచిన్నికూతు ♦ లలితాకారన్ ॥

ఉ॥ ఆయలివేణియందుగనె ♦ నాతడుపుత్త్రిలరూపవంతులన్
శ్రీయుతులన్ జిరాయువుల ♦ శిష్టగుణాంచితులన్ ప్రమోద సం
ధాయకలక్షణాంచితుల ♦ ధన్యులనిద్దరవారు సత్యనా
రాయణమూర్తి యప్పన స ♦ మాఖ్యులవర్ధిలుచుండిరిద్దరన్ ॥

తే॥ గీ॥ ఇట్టిసంపత్సమృద్ధిచే ♦ నెసఁగునట్టి
గొలిచినకొండయాఖ్యుండు ♦ కొదువలేక
నాయురారోగ్యపుత్త్రిపౌ ♦ త్త్రాభివృద్ధిఁ
బొందివర్ధిల్లుఁగావుతఁ ♦ బుడమియందు ॥

శ్రీరామాయనమః

గోలి చినకొండయాఖ్యశతకము.

ప్రారంభము.

గీ॥ శ్రీరమాధవభక్తి వి ♦ శేషహృదయ
శస్తసంకల్పచయ సూరి ♦ జనవిధేయ
సర్వమంగళనిలయ స ♦ త్సాంప్రదాయ
గోలి చినకొండయాఖ్య స ♦ ద్గుణగణాఢ్య ॥ ౧

గీ॥ తారఘనసారకుందమం ♦ దారచంద్ర
శారదాభ్రతుషారప ♦ టీరహార
పారదామలసద్యశ ♦ స్సారకలిత
గోలి చినకొండయాఖ్య స ♦ ద్గుణగణాఢ్య ॥ ౨

గీ॥ శాంతలక్ష్మీనివాస ని ♦ శాంతధర్మ
వాసితస్వాంతసద్రూప ♦ వరజయంత
దాంతసత్యహరిశ్చంద్ర ♦ దాననిరత
గోలి చినకొండయాఖ్య స ♦ ద్గుణగణాఢ్య ॥ ౩

గీ॥ అమితగుణసాంద్ర సత్కవి ♦ కుముదచంద్ర
పూజితకవీంద్రపోషిత ♦ బుధజనేంద్ర
భోగదేవేంద్రధైర్యస ♦ ద్భూధరేంద్ర
గోలి చినకొండయాఖ్య స ♦ ద్గుణగణాఢ్య ॥ ౪

గీ॥ సుకవికవితావప్రసంగ స♦చ్ఛుభతరంగ
మందరానంగనంలిప్త♦చందనాంగ
భజితశ్రీరంగసత్కీర్తి♦విజితగంగ ॥ గోలి ॥ ౫

గీ॥ భూరిధైర్యగిరీంద్రవి♦భూతిసాంద్ర
భవ్యతరకీర్తిసాంద్రవై♦భవసురేంద్ర
వదనజితచంద్రయనుపమ♦బలమృగేంద్ర ॥ గోలి ॥ ౬

గీ॥ అబ్జగర్భుండునీకుదీ♦ర్ఘాయువొసఁగు
నంబుజాక్షుండుసంపద♦లమితమొసఁగుఁ
జంద్రజూటుండుశాశ్వతై♦శ్వర్యమొసఁగు ॥ గోలి ॥ ౭

గీ॥ సురగణవిభుండుభోగంబు♦గురుతరముగ
వహ్నితేజంబుసమర్తి♦వాసికెక్కు
ధర్మమునునిచ్చిప్రోతురు♦దయనునిన్ను ॥ గోలి ॥ ౮

గీ॥ నిర్ఋతిసత్కృపచేనిచ్చు♦నీకుజయము
వరుణదేవుండుభూమిని♦వాంఛితంబు
నిచ్చి రక్షించునిత్యంబు♦నిచ్చమెచ్చి ॥ గోలి ॥ ౯

గీ॥ వాయువెల్లప్పుడారోగ్య♦వర్ధనంబు
ధనదుఁడెంతయునక్షీణ♦ధనమునీకుఁ
గూర్మినిడుదురువాంఛాను♦కూలముగను ॥ గోలి ॥ ౧౦

గీ॥ మహిమనీశుండుసంపద♦మాన్యతయును
గమలినీనాథుఁడమితతే♦జమునునొసఁగి
ప్రోవవర్థిల్లుమయ్యాసం♦పూర్ణగరిమ ॥ గోలి ॥ ౧౧

గీ|| పూర్ణచంద్రుఁడు సత్కళా ♦ పూర్ణతయును
భామదేవుండుసౌఖ్యసం ♦ పత్తినీయ
శిష్టనుతిఁబొందివృద్ధిని ♦ జెందుమయ్య ॥ గోలి ॥ ౧౨

గీ|| శశిధరతనూజుఁడొసఁగుత ♦ సకలసౌఖ్య
చయము సురమంత్రిబహునీతి ♦ చయమునిచ్చి
ప్రోవవర్ధిల్లుమయ్యసం ♦ పూర్ణముగను ॥ గోలి ॥ ౧౩

గీ|| శుక్రుఁడుదయారసంబున ♦ సూక్ష్మబుద్ధి
నఖిలమంగళములనిచ్చి ♦ సుఖిపఁగాఁగ
సర్వకాలంబుఁబ్రోచు ♦ నిన్నుర్వియందు ॥ గోలి ॥ ౧౪

గీ|| సూర్యసంభవుఁడిచ్చుతఁ ♦ జోద్యముగను
సర్వదారిద్ర్యభేదులౌ ♦ సౌఖ్యములను
రాహువిచ్చుతశత్రుని ♦ రాననంబు ॥ గోలి ॥ ౧౫

గీ|| కేతువొసఁగును ధైర్యంబు ♦ ఖ్యాతిగాను
సుందరముకుందచరణార ♦ విందయుగళ
సేవకుఁడవైననీకు నీ ♦ క్షితితలమున ॥ గోలి ॥ ౧౬

గీ|| అతులశీతలదృష్టిసం ♦ తతులనతుల
గతులతోడనునాసిరి ♦ గరితమెపుడు
నీకు సిరులిచ్చిప్రోచుత ♦ లోకమలర ॥ గోలి ॥ ౧౭

గీ|| అంగజారికివామాంగ ♦ సంగినియగు
సర్వమంగళనీకున ♦ ఖర్వసర్వ
మంగళావాప్తినొసగూర్చి ♦ మనుచుఁగాత ॥ గోలి ॥ ౧౮

గీ॥ భారతీభామచంద్రికా ♦ భాసధామ
వివిధవిద్యానిరూఢిని ♦ న్వేలయఁజేసి
మనుచుఁగావుతసత్కృపా ♦ మహిమతోడ ॥ గోలి ॥ ౧౯

గీ॥ నాదుకవితాసరోజాక్షి ♦ నీదుగుణగ
ణాళిఁగనుఁగొనివరియించె ♦ జాలమేల
లీలగ్రహియింపుమిదిమంచి ♦ వేళసుమ్ము ॥ గోలి ॥ ౨౦

గీ॥ పృథుపదగతిగలది స ♦ న్మధురవాక్య
మంజులయ్యానసమంచిత ♦ మందగమన
లీలఁగవితావధూమణి ♦ నేలుమయ్య ॥ గోలి ॥ ౨౧

గీ॥ తారహారంబునకుఁగల్గు ♦ తళుకుబెళుకు
కొంతకాలంబునకుఁదగ్గుఁ ♦ గొంతకొంత
చారుకవితాస్రజంబిది ♦ శాశ్వతంబు ॥ గోలి ॥ ౨౨

గీ॥ వాడుఁబోఁడుమలినంబు ♦ గూడదిందు
ఖండితముగాక స్వచ్ఛమై ♦ యుండునట్టి
చారుకవితాస్రజంబిది ♦ శాశ్వతంబు ॥ గోలి ॥ ౨౩

గీ॥ పుడమిరాజ్యంబుసంపద ♦ భోగభాగ్య
తతులుజనులకుశాశ్వత ♦ గతులుగావు
చారుసత్కృతిధరనిల్చు ♦ శాశ్వతముగ ॥ గోలి ॥ ౨౪

గీ॥ సప్తసంతానములలోఁ బ్ర ♦ శస్తిఁగాంచి
ఖిలముగానిదిధాత్రిపైఁ ♦ గృతియెకానఁ
బ్రీతినీకృతిఁగొనుమయ్య ♦ ఖ్యాతిగలుగు ॥ గోలి ॥ ౨౫

గీ॥ చంద్రశేఖరమూర్తి న ♦ చ్చంద్రికలను
గమలనాథుండుసుందర ♦ కౌస్తుభంబుఁ
దాల్చుభంగిని నీకృతిఁ ♦ దాల్చుమయ్య ॥ గోలి ॥ ౨౬

గీ॥ భారతాదిమహారాజ ♦ భవ్యకథలు
పుడమిశాశ్వతకృతులనే ♦ పొగడఁబడియె
గాదె కృతిసర్వకళ్యాణ ♦ కరముసుమ్ము ॥ గోలి ॥ ౨౭

గీ॥ పాలకడలినిబుట్టి యిం ♦ పారునట్టి
కుముదబాంధవుభంగిని ♦ గొమరుమిగిలి
భూరి శ్రీగోలివంశాబ్ధిఁ ♦ బుట్టితివిగ ॥ గోలి ॥ ౨౮

గీ॥ కల్పసుమగుచ్ఛములమధు ♦ కరచయంబుఁ
జేరి గానంబుఁజేసెడి ♦ చెన్ను మెఱయఁ
బొగడుచుందురుకవులు ని ♦ న్భూరిగతుల ॥ గోలి ॥ ౨౯

గీ॥ భూజములలోనఁ గల్పవృ ♦ క్షంబుమాడ్కి
సకలనక్షత్రములలోనఁ ♦ జంద్రుకరణి
వెలుఁగుచుందువు సత్కీర్తి ♦ వెలుఁగుచుండ ॥ గోలి ॥ ౩౦

గీ॥ భూధరంబులఁగాంచన ♦ భూధ్రముగతి
సాగరంబులలోఁ బాల ♦ సంద్రముగతి
ధైర్యగాంభీర్యములనీవు ♦ తనరుచుందు ॥ గోలి ॥ ౩౧

గీ॥ దీనులను దండ్రితీరునఁ ♦ బూనిమెప్పు
డన్నవస్త్రంబులనునిచ్చి ♦ యాదరమునఁ
బోషణముఁజేతునీదయ ♦ పొగడవశమె ॥ గోలి ॥ ౩౨

గీ॥ ధర్మమనుమూలమును మిత్రి ♦ తతియనంగఁ
బరగుశాఖలుఁ గీర్తిపు ♦ ష్పంబులొప్పఁ
గల్పవృక్షంబుతోఁబోల్పఁ ♦ గాఁలుచుందు ॥ గోలి ॥ 33

గీ॥ కవిమనోరథమీడేర్చు ♦ కల్పతరువ
వనుచుభూజనులెల్ల ని ♦ న్వినుతిఁజేయ
దానతత్పరమూర్తివై ♦ తనరుదయ్య ॥ గోలి ॥ 38

గీ॥ ఎవ్వరేకార్యములు తమ ♦ కీప్సితముగఁ
బలుకుచుందురొవారికా ♦ బహువిధంపుఁ
గోర్కులనుదీర్చిమన్నించు ♦ గొప్పదొరవు ॥ గోలి ॥ 3౫

గీ॥ ధీరవర్యులలోపల ♦ ధీరతముఁడ
వతులమతిమంతులందున ♦ నలఘుతరుఁడ
వనుచుజనులెల్ల నుతియింప ♦ నలరుదుభళి ॥ గోలి ॥ 3౬

గీ॥ తావకీయంబదైన యు ♦ దారవాక్య
సరణివై రాగ్యభక్తిప్రి ♦ చారముగతి
వెలయుచుండును బదుగురు ♦ గలుగుచోట ॥ గోలి ॥ 3౭

గీ॥ మున్ను బలిశిబిమాంధాతృ ♦ ముఖ్యనృపుల
యలఘుదానవిలాసము ♦ ల్బలుకవినమె
తమనుత్వద్దానమహిమకు ♦ సాటిగలదె ॥ గోలి ॥ 3౮

గీ॥ జాతులందునఁ గడపటి ♦ జాతికైన
నన్నమడిగిన లేదన ♦ వాత్మఁదలఁతు
వాత్మవత్సర్వభూతాని ♦ యనెడునుడిని ॥ గోలి ॥ 3౯

గీ॥ తావకీన సుకీర్తి కాం ♦ తాలలామ
గగనరంగస్థలంబున ♦ సొగసుమీఱ
నార్యజనములు మెచ్చ నా ♦ ట్యంబుఁ జేయు ॥ గోలి ॥ ౪౦

గీ॥ దేహియనుమాట నీనోటఁ ♦ దెలియరాదు
దేహియనవాస్తియనియెడు ♦ నూహ లేదు
దేహినాస్తులవిడనాడి ♦ తేజరిలుదు ॥ గోలి ॥ ౪౧

గీ॥ దానములలోనఁ గన్యాప్ర ♦ దానమహిమ
మెక్కువనుచును బండితుల్ ♦ పెక్కుగతులఁ
జెప్ప చేయింపఁ జేయుదు ♦ చెలువు మెఱయ ॥ గోలి ॥ ౪౨

గీ॥ అన్నమడిగినవారల ♦ కన్నమొసఁగి
వస్త్రమడిగినవారికి ♦ వస్త్రమిచ్చి
యాచకాళినిదృప్తిచే ♦ నలరఁ జేతు ॥ గోలి ॥ ౪౩

గీ॥ ధర్మవిత్తతి నహింసయే ♦ ధర్మమనెడి
వేదవాక్కులు వినుట వి ♦ నేకహృదయ
శీలమున నట్టిధర్మమే ♦ చేతువీవు ॥ గోలి ॥ ౪౪

గీ॥ సర్వపౌరాణిక కథాప్ర ♦ సంగచతుర
వచనరచనావిలాసైక ♦ వదనకంజ
యుతుఁడవగుచును వెలయుదు ♦ వుర్విలోన ॥ గోలి ॥ ౪౫

గీ॥ మూఁడుగుణములలోపల ♦ మోదమొసఁగు
సత్త్వగుణమనిపండితు ♦ లన్నుతింప
వట్టి సత్త్వంబుఁబూనితి ♦ వయ్యనీవు ॥ గోలి ॥ ౪౬

గీ॥ క్షీరసాగరకన్యకా ♦ చరణయుగ్మ
మంజుమంజీరనిక్వణ ♦ రంజితమయి
నీదుసద్మంబుమంగళ ♦ నిలయమగును ॥ గోలి ॥ ౪౭

గీ॥ ప్రజలలో దీనులను నీదు ♦ ప్రజలభంగిఁ
దలఁచిపోషింపఁజూచెదు ♦ తవిలినీవు
ధవళితాజాండసత్కీర్తి ♦ ధర్మమూర్తి ॥ గోలి ॥ ౪౮

గీ॥ కామముఖవైరిషట్కవ ♦ ర్గంబునిన్ను
జేరఁజాలదు ధర్మసం ♦ శీలివగుట
నీచరిత్రంబు వాచామ ♦ గోచరంబు ॥ గోలి ॥ ౪౯

గీ॥ విశ్వకరువిశ్వరూపుని ♦ విశ్వమయుని
విశ్వనాథుని శాశ్వతు ♦ విష్ణుమూర్తిఁ
దలఁచి సేవించుభక్తిత ♦ త్పరుఁడవీవు ॥ గోలి ॥ ౫౦

గీ॥ కమలనాథుని సత్కృపా ♦ కలితమహిమఁ
జేసి సౌభాగ్యలక్ష్మిచేఁ ♦ జెన్నుమీఱు
భాగ్యశాలివి నీవతి ♦ భవ్యమతివి ॥ గోలి ॥ ౫౧

గీ॥ నిండుకవులకు బంగారు ♦ కొండవనఁగఁ
బండితాళికి సురలోక ♦ పాదపంబ
వనఁగనొప్పెదుసతతదా ♦ నాతిశయుత ॥ గోలి ॥ ౫౨

గీ॥ జైనచార్వాకబౌద్ధపా ♦ షాణమతము
లందుఁగల్గిననాస్తిక ♦ త్వాదిధర్మ
మొందకాస్తికతాధర్మ ♦ మొందెదీవు ॥ గోలి ॥ ౫౩

గీ॥ ఇంద్రియాదులఁగన్గెడు ♦ తంద్రి మెఱఁగి
మెలఁగుచుందువునీవు చం ♦ చలము లేక
కలిని నీవంటివారలు ♦ గలరెభువిని ॥ గోలి ॥ ౫౪

గీ॥ భూరిభవసాగరం బీఁద ♦ బుద్ధిఁదలఁచి
సత్యమనునావ చేఁగాని ♦ చనఁగరాద
టంచు మది నెంచి దానిగ్రి ♦ హించితీవు ॥ గోలి ॥ ౫౫

గీ॥ శౌక్యకార్యప్రవీణతా ♦ లక్షితుండ
వతులచాతుర్యధుర్యుండ ♦ వలఘుధైర్య
మతివిరసికత్వమునమున ♦ ప్రథితుఁడవుగ ॥ గోలి ॥ ౫౬

గీ॥ రతినిఁదెగడెడిసౌభాగ్య ♦ యుతసురూప
వతినిమంగమసతిని నీ ♦ వతిముదమునఁ
బరిణయంబయి సుఖములఁ ♦ బడసినావు ॥ గోలి ॥ ౫౭

గీ॥ విబుధముఖ్యులునీకడ ♦ వెలసియుంట
సకలవిద్యాధరుల్గోష్ఠిఁ ♦ జలుపుచుంట
సురపతినిబోలియుందువు ♦ శుభగచరిత ॥ గోలి ॥ ౫౮

గీ॥ ఘనముఘనముగవర్షించు ♦ కరణినీవు
కనకధారలువర్షించి ♦ కవిజనాళి
సస్యములఁబ్రోచెదెప్పుడు ♦ సరసగతుల ॥ గోలి ॥ ౫౯

గీ॥ రంగుమీఱినసంపెగకు ♦ భృంగమట్లు
పరులసతులనుజేరవు ♦ పరమధర్మ
హానియంచునునీమది ♦ లోననెంచి ॥ గోలి ॥ ౬౦

గీ॥ నీదుభవనంబుమంగళ ♦ నిలయమెపుడు
నీకుమారుండుసుందర ♦ శ్రీకుమారుఁ
డిట్టి నీభాగ్యమెన్నంగ ♦ నేరితరము ॥ గోలి ॥ ౬౧

గీ॥ దైవతములంచుగురువులఁ ♦ దలఁతువెపుడుఁ
బ్రాణపదమంచుమిత్రులఁ ♦ బరమకృపను
జూచెదెప్పుడుజనములు ♦ చోద్యమంద ॥ గోలి ॥ ౬౨

గీ॥ లోకసన్నుతలోకేశ ♦ లోకపాల
లోకవంద్యులపూజలు ♦ లోకమలరఁ
జేయుచుందువుభక్తిచేఁ ♦ జెలఁగినీవు ॥ గోలి ॥ ౬౩

గీ॥ నందనందనపాదార ♦ విందయుగళ
మొందియానందమున నీదు ♦ డెందమెపుడు
గంధశీతలమైయొప్పుఁ ♦ గామరూప ॥ గోలి ॥ ౬౪

గీ॥ నీదు దక్షిణహస్తంబు ♦ నిఖిలబుధుల
భూరిఫలదానములఁదృప్తిఁ ♦ బొందఁజేసి
కల్పశాఖిసమానమై ♦ క్రాలుచుండె ॥ గోలి ॥ ౬౫

గీ॥ భూసురోత్తమభక్తియు ♦ భూరిదేవ
పాదపూజానురక్తియుఁ ♦ బరమపురుష
ధ్యానసక్తియు నీకుఁబ్ర ♦ ధానములగు ॥ గోలి ॥ ౬౬

గీ॥ గోగణంబులపూజయుఁ ♦ గోవిదగురు
దివ్యజనతోషణంబును ♦ నవ్యమధుర
భాషణంబునుగల్గినం ♦ తోషివగుము ॥ గోలి ॥ ౬౭

గీ॥ తావకీయగుణోద్వల్లి ♦ దశదిశలను
బ్రాఁకి సత్కీర్తివిస్ఫూర్తి ♦ ఫలచయంబుఁ
గాంచివర్ధిల్లుచున్నది ♦ ఘనముగాను ॥ గోలి ॥ ౧౮

గీ॥ ధనము విద్యయు వంశంబు ♦ ధవళకీర్తి
దానసౌజన్యసంపత్తి ♦ ధైర్యగరిమ
నీకుఁగలభంగిఁగలవె మా ♦ నిసులకిలను ॥ గోలి ॥ ౧౯

గీ॥ దరను బెల్లంబు తేనెచ ♦ క్కెరలమించి
పనసఖర్జూరకదళికా ♦ ఫలరసముల
మించు నీవాక్యమాధుర్య ♦ మెంచిచూడ ॥ గోలి ॥ ౨౦

గీ॥ నీకృపాదృష్టియెవనిపై ♦ నెగడునతఁడు
దీనుఁడైనను కౌబేర ♦ దివ్యవిభవ
శాలియగుచునువర్ధిల్లు ♦ శాశ్వతముగ ॥ గోలి ॥ ౨౧

గీ॥ తావకీయమనీషను ♦ దలఁచినపుడు
శేషఫణిపతిసిగ్గొంది ♦ శిరమువంచు
దొడ్డభారంబునెత్తిపైఁ ♦ బడ్డరీతి ॥ గోలి ॥ ౨౨

గీ॥ నిత్యసుజ్ఞాని నిర్నిద్రి ♦ సత్యరతుఁడు
ధర్మనైపుణ్యతాజిత ♦ ధర్మరాజు
అనుచు నీయెడజనముల ♦ వినుతులెనఁగు ॥ గోలి ॥ 23

గీ॥ రూపమునఁజూడఁగా నిక్షు ♦ చాపుఁడనుచు
సత్యమునఁజెప్పఁగా హరి ♦ శ్చంద్రనృపుఁడె
యనుచు నీయెడజనముల ♦ వినుతులెనఁగు ॥ గోలి ॥ ౨౪

గీ॥ వర్ణనీయమహాదాన ♦ కర్ణుఁడనుచు
దివ్యధిషణాతిశయమున ♦ధిషణుగెలుచు
ననుచు నీయెడజనముల ♦ వినుతులెనఁగు ॥ గోలి ॥ ౭౫

గీ॥ అచ్యుతామలభక్తిఁబ్రి ♦ హ్లాదుఁడనఁగ
భోగవైభవములస్వర్గ ♦ పురవిభుండు
నాఁగవిలసిల్లితివిగద ♦ త్యాగశీల ॥ గోలి ॥ ౭౬

గీ॥ కవిమనోరథసంసిద్ధి ♦ కల్పభూజ
మనుచు భూజనులెల్ల ని ♦ న్వినుతిఁజేయ
భూరి శ్రీగోలివంశాబ్ధిఁ ♦ బుట్టినావు ॥ గోలి ॥ ౭౭

గీ॥ అన్నదానంబుచేవిబు ♦ధాళిఁదనిపి
విష్ణుపదసక్తిచేనొప్పి ♦ వెలసినావు
గోలివంశాబ్ధిశశివనఁ ♦ జాలినావు ॥ గోలి ॥ ౭౮

గీ॥ సస్యపరిపాలనంబును ♦ జలిపియుంట
దేవగురుపూజనంబులఁ ♦ దేజరిలుట
గోలివంశాబ్ధిశశివనఁ ♦ జాలినావు ॥ గోలి ॥ ౭౯

గీ॥ దీనసంరక్షణత్వంబుఁ ♦ బూనియుంట
బంధుసంతోషణంబునఁ ♦ బరగియుంట
గోలివంశాబ్ధిశశివనఁ ♦ జాలినావు ॥ గోలి ॥ ౮౦

గీ॥ నవరసంబులుగల్గుని ♦ న్నవనిజనులు
మోహనాంగుఁడవనిమెచ్చి ♦ మోదమొంద
గోలివంశాబ్ధిశశివనఁ ♦ జాలినావు ॥ గోలి ॥ ౮౧

గీ॥ కువలయామోదసంధాన ♦ గుణముగలిగి
భువిని శ్రీగోలివంశాబ్ధిఁ ♦ బొడమినట్టి
పూర్ణశశివనిజనులు ని ♦ న్బొగడుచుంద్రు ॥ గోలి ॥ ౮౨

గీ॥ తావకీయమహాదాన ♦ తతిని జెప్ప
ధరణిబలిశిబికర్ణమాం ♦ ధాతృముఖ్య
నృపులదానంబులనుబోలి ♦ నెగడుగాదె ॥ గోలి ॥ ౮౩

గీ॥ కవిజనాళికిఁ బెరటిలోఁ ♦ గల్పకంబు
విబుధజనములదొడ్డిలో ♦ వేల్పుగిడ్డి
విధమునను దానగరిమచే ♦ వెలసితీవు ॥ గోలి ॥ ౮౪

గీ॥ బహుళపుత్త్రులఁ గూఁతుల ♦ బహుళధనము
బహుళసంపదకీర్తియు ♦ బహుళముగను
నిందుశేఖరమూర్తి నీ ♦ కిచ్చుఁగాక ॥ గోలి ॥ ౮౫

గీ॥ పుట్టినింటను మఱియుఁదా ♦ మెట్టినింట
నఖిలగుణముల నలరారి ♦ యబ్ధికన్య
వలెనటించెడుభార్యఁ జే ♦ పట్టితీవు ॥ గోలి ॥ ౮౬

గీ॥ మనుజవర్యులుదొరలు న ♦ మ్మదమెసంగ
గౌరవాదరణంబులు ♦ గడలుకొనఁగ
పన్నుతులుసేయుచుంద్రు ని ♦ న్సభలయందు ॥గోలి॥ ౮౭

గీ॥ కమలజుఁడు రెండుకరములు ♦ గలుగఁ జేసి
నీదుదాతృత్వమునకు న ♦ నేకకరము
లుండునట్లుగఁ జేయలే ♦ కునికిఁదగదు ॥ గోలి ॥ ౮౮

గీ॥ అవని నీకృపసిరులకు ♦ నాటపట్టు
పటుతరంబగు కోపంబు ♦ కుటిలమనుజ
సంఘులతికాలవిత్రింబు ♦ సాటియగును ॥ గోలి ॥ ౫౯

గీ॥ ధరణిఁబద్మజువ్రాఁత ల ♦ స్థిరములైన
నీదుశాసనపత్రికల్ ♦ నెగడుచుండుఁ
బుత్రపౌత్రాన్వయస్థిర ♦ భూతినిచ్చి ॥ గోలి ॥ ౬౦

గీ॥ దాతలయ్యనుగొందఱు ♦ ధనములేక
తనరుచుందురు ధనమున్నఁ ♦ దనరుమాఢ్య
ములను ధనికత్వదాతృత్వ ♦ ములనుగంటి ॥ గోలి ॥ ౬౧

గీ॥ ధనముగలిగినమదముచేఁ ♦ దనరిస్వకుల
కర్మరాహిత్యతనుబొందు ♦ దుర్మతుఁడిల
సిరులుగలిగియు హరిభక్తి ♦ మఱువవీవు ॥ గోలి ॥ ౬౨

గీ॥ ధర్మతత్పరమూర్తి వి ♦ దానపరుఁడ
వతులకళ్యాణగుణముల ♦ కాటపట్టు
వనుచుజనములు నిన్నెప్పు ♦ డభినుతింతురు ॥ గోలి ॥ ౬౩

గీ॥ పుణ్యజనములఁదునుమని ♦ పురుషవరుఁడు
చక్రిపీడనొనర్చని ♦ చల్లనయ్య
యనుచుజనములు నిన్నెప్పు ♦ డభినుతింతురు ॥ గోలి ॥ ౬౪

గీ॥ నిరుపమానందరసికత ♦ లెన్నరయువాఁడ
వనుదినంబును నిత్యక ♦ ళ్యాణపచ్చ
తోరణంబులఁజెలఁగెడి ♦ దొరవునీవు ॥ గోలి ॥ ౬౫

గీ॥ తావకీయమహోన్నత ♦ దానలక్ష్మి
కమలకీర్తిసితచ్ఛత్రి ♦ మగుచుఁదనరె
ధవళసుగుణైక సా ♦ వర్ణదండమొప్ప ॥ గోలి ॥ ౯౬

గీ॥ ధరణిఁ బెద్దాపురంబున ♦ దానజనులఁ
బ్రోవఁదలపోసి వెలసిన ♦ పుణ్యమూర్తి
రామదేవుండు మీకిచ్చుఁ ♦ గామితములు ॥ గోలి ॥ ౯౭

గీ॥ మంగళాలయుఁ డ్వేలు ♦ మంగఁగూడి
పెద్దపురమున వెలసిన ♦ వేంకటేశ
మూర్తిదయచేయు మంగళ ♦ ములనుమీకు ॥ గోలి ॥ ౯౮

ఉ॥ వ్రాసితిదీనిఁ బెద్దపుర ♦ పాలక వేంకటనాథుసత్కృపన్
పీనముఁబొందిదోషములు ♦ విస్పగనుండవుగల్గియుండినన్
రోసముమాని పండితవ ♦ రుల్దయదిద్దుఁడు దిద్దువారికే
దోసిలిచేసి మ్రొక్కెదను ♦ దోసమెఱుంగక దిద్దఁబోకుఁడీ॥

సమాప్తము.

శ్లో॥ శ్రీమదాంధ్రవిషయేషు గౌతమీ -
సీమ్ని రాజతి పరం బృహత్పురం ।
శ్రీకరం సకలసంపదాకరం - లోకనాథపుర వైభవోత్కరం॥

శ్లో॥ తస్మింత్సర్వగుణోత్కరా హరిపదద్వంద్వాబ్జసేవారతా -
భ్రాజంతే జపునర్లగోత్రజనితాశ్శ్రీగోలిగేహాహ్వయాః ॥
యాస్సుతాంశ్చతురో ముమోద సమవాప్యార్థానివోత్తార
కాన్ - సచ్ఛూద్రాన్వయశేఖరస్సుకృతవాన్ సప్తన్నా
మాపరం ॥

శ్లో॥ ప్రథమోనతు తేషు జన్మనా - పెదకొండయ్యసమాహ్వయః
పరం ॥ అధికారపదాప్తిసంపదా - ప్రథితైర్దానముఖై
శ్చసద్గుణైః ॥

శ్లో॥ శ్రీమాన్ చకాస్త్యప్పలరాజునామా - కామేస్వపూర్ణ
స్సకలైర్ద్వితీయః । ధీమాన్ తృతీయశ్చినకొండయాఖ్య-
స్తేషాం తురీయశ్చ సరామమూర్తిః ॥

శ్లో॥ సర్వే సద్గుణలబ్ధనిర్మలయశస్సారోత్కరా భ్రాతర - స్తత్రా
ప్తాచినకొండయాభిదసుధీర్విద్వద్విధేయో ముదా ॥ అయః
కీర్తిసుతార్థముఖ్యఫలదామేతాం కృతిం లబ్ధవాన్ - స్థేష్ఠాస్సం
తియదితు మధ్యమితి తాన్సత్పండితాన్ప్రార్థయన్ ॥

ఇతి గ్రంథశోధకస్సుదర్శనం అనంతాచార్యః
సా॥ పెద్దాపురం.